# <u>పత్రికా ప్రకటన</u>

**తేది.01.02.2018.**

## <u>ఆటోలో మరిచి పోయిన బ్యాగ్‌ను దొంగిలించిన నిందితులను సీసీ కెమెరా ఆధారంగా గుర్తించి అరెస్ట్</u>

***వారి వద్ద నుండి సుమారు రూ. 9 లక్షల 50 వేలు విలువ చేసే చోరీ సొత్తు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు ది.31.01.18న గవర్నర్‌పేట, బీసెంట్ రోడ్డు, రాజాగోపాలచారి వీధిలో జైహిందు కాంప్లెక్స్ వద్ద అనుమానంగా సంచరిస్తున్న ఇద్దరు నిందితులను గుర్తించి అదుపులోనికి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితులు ఆటోలో ప్రయాణించిన ప్యాసింజర్‌లు మరచిన బ్యాగ్‌ను దొంగిలించినట్లు వెల్లడి కావడంతో వారిని అరెస్ట్ చేసి, రూ.9 లక్షలు 50 వేలు విలువ చేసే బంగారు వస్తువులు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**<u>నిందితుల వివరాలు:</u>**

**1) మహాబూబ్ నగర్, నల్లకుంట తండాకు చెందిన గుగులోతు వెంకన్న (35) (ఆటో డ్రైవర్)**

**2) విజయవాడ ఇబ్రహీంపట్నం, కొండపల్లికి చెందిన గుంజా సైదులు (38) (ఆటో ఓనర్)**

విచారణలో... పై నిందితులు ది.29.01.2018వ తేది సాయంత్రం విజయవాడ బెంజ్ సర్కిల్ నుండి వారధి వైపు సర్వీస్ ఆటోను ఎక్కిన ఇద్దరు మహిళలు తిరిగి వారధి వద్ద దిగారు. వారు దిగుతూ వారితో తీసుకుని వచ్చిన లగేజీ బ్యాగ్‌లలో విలువైన బంగారు వస్తువులు ఉన్న బ్యాగ్‌ను మరచిపోవటం జరిగింది. ఈ క్రమంలో ఆటో డ్రైవర్ ప్రయాణీకులు మరచిపోయిన బ్యాగ్‌ను గుర్తించి తిరిగి ప్రయాణీకులకు ఇవ్వకుండా బ్యాగ్‌ను దొంగిలించాలనే ఉద్దేశ్యంతో ఆటో డ్రైవర్ అయిన గుగులోతు వెంకన్న బ్యాగ్‌ను దొంగిలించి అక్కడ నుండి ఉడాయించాడు.

దొంగిలించిన బ్యాగ్‌ను తన ఆటో ఓనరు అయిన గుంజా సైదులు దగ్గరకు వెళ్ళి బ్యాగ్ సంగతి చెప్పగా అంతట ఇద్దరు కలసి బ్యాగ్‌ను చూడాగా దానిలో విలువైన బంగారు వస్తువులు ఉండటం గమనించి వాటిని దొంగిలించాలనే ఉద్ధేశ్యంతో ఎవరికీ చెప్పకుండా ఆ బ్యాగ్‌ను వారివద్దనే ఉంచుకున్నారు.

ఈ క్రమంలో ఆటో గురించి ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో బాధితురాలకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసు వారు అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి సీసీ టివి ఫుటేజ్‌ను పరిశీలించి నింధితులను గుర్తించడమైనది.

ఈ నేపథ్యంలో ది.31.01.18న గవర్నర్‌పేట, బీసెంట్ రోడ్డు, రాజగోపాలచారి వీధిలో జైహింద్ కాంప్లెక్స్ దగ్గర నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేసి, వారి వద్దనుండి రూ.9 లక్షల 50 వేలు విలువ చేసే బంగారపు సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--